ఓం శ్రీ సాయిరాం

## ఒక సేవా సమితి ని సక్సెస్‌ఫుల్ గా (నిర్వహించడానికి) అమలు చేయడానికి

**ఉపోద్ఘాతము –**

శ్రీ సత్యసాయి సేవా సమితి యొక్క బాధ్యతలు వహించడం ఒక గొప్ప సదవకాశము.మనము పూర్వజన్మలో చేసుకున్న మరియు ప్రస్తుత జన్మలో చేసిన మంచిసేవల వల్ల మరియు భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్యానుగ్రహము వలననే ఇది సాధ్యమవుతుంది. మరి ఇంతటి సదవకాశమును అదృష్టమును పొందిన వారు ఎంతో స్థిరచిత్తులై, మహదానందముతో, అధికమైన ఉత్సాహముతో ఈ బాధ్యతను నిర్వర్తించవలెను భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి పట్ల అచంచలమైన విశ్వాసము, భక్తిశ్రద్ధలు కల్గి యుండడము మొదటి అవసరము(లక్షణం). బాబావారి ఉపన్యాసములను నిరంతరము పఠిస్తూ దినదినం ప్రేమ తత్వము యొక్క మాధుర్యమును మనం అనుభవిస్తు ఇతరులకు పంచుతూ మన ఆధ్యాత్మిక జీవితమునకు ఒక సార్థకత మరుయు ఉద్దేశ్యము ఏర్పరుచుకోవడం రెండవ అవసరం.

**ఆదర్శమైన సంస్థ –**

మరి ఇంతటి గొప్పవిలువలు కలిగిన సేవాసంస్థను నడపడమంటే సామాన్య విషయమా? సాక్ష్యాత్తు అవతారవురుషుని నామముతో నడుస్తున్న ఈ సత్యసాయి సేవాసంస్థను అతి జాగ్రత్తగా ప్రతిక్షణం కంటికి రెప్పలా కాపాడుతూ ముందుకు తీసుకొని పోవలసిన బాధ్యత మనపై (కన్వీనర్ మరియు సమన్వయకర్తలపై) స్వామి ఉంచినారు. ఒక ఆదర్శ వంత మైన సంస్థగా తీర్చిదిద్ది భగవాన్ శ్రీ బాబావారు నిర్దేశించిన, ఉద్దేశించిన సూత్రముల కనుగుణముగా సంస్థను నడిపి చెక్కుచెదురకుండా భావితరాలకు ఈ గొప్ప సంస్థను అందజేయవలెను. సంస్థయొక్క (సేవాసమితి) కన్వీనరు అంటే భగవానుని ప్రతీక, ప్రతిబింబము మరియు సమాజమునకు భగవంతునికి అతడు వారధి (Bridge). ఎంతో సంస్కారమును,వినయ విధేయతలను తను స్వంతంచేసుకున్న వ్యక్తిగా ఉండవలెను.

**సేవాసమితికి ఊపిరి –** నగరసంకీర్తన మరియు భజనలు సేవాసమితికి ఊపిర వంటివి. వీటిలో ఏఒక్కటి లేక పోయినా సేవాసమితి కొనఊపిరితో ఉన్నట్లే. అందుకే ఈ రెండు అతి ముఖ్యమైన ఆధ్యాత్మిక సాధనలు. వీటిని అబివృద్ధిపరచడంలో, ఎక్కువ మంది పాల్గొనే రీతిలో మనంప్రణాళిక వేసుకోవాలి.

**భజన ప్రాముఖ్యత –** భజనలో ఉండే ఆనందము మరియు నామస్మరణ తో వచ్చే లాభాలు ఎన్నైనా వ్రాయవచ్చును. భజన జీవితానికి, సంస్థకు ఆధారమైన ఒక సాధన. సేవాసంస్థలో కన్వీనరు మరియు సమన్వయకర్తలు భజనపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచిగా పాడగల్గేవారిని ఎంచుకొని భజనలను ఒక ఉన్నతమైన ఆధ్యాత్మిక సేవలుగా నిర్వహిచవలెను. భజనలు సరిగ్గా జరగడం లేదంటే సేవాసమితి పునాదులు కదులుతున్నట్లుగా భావించాలి. అప్పుడు సేవాసమితి తిరోగతి పట్టే అవకాశం ఉన్నది. భగవాన్ బాబావారి అవతార కార్యక్రమము ప్రారంబమైనది.భజనతోటే (మానస భజరే గురుచరణం.........).

**సేవాకార్యక్రమముల రూపకల్పన-**

సేవాసమితిలో కార్యక్రమములను రాష్ట్ర సమన్వయకర్తల సూచన మేరకు ఏర్పరుచుకొనవలయును. స్థానిక అవసరాలను, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇచ్చిన సూచనలను కొద్దిగా మార్పు చేసికొన వచ్చును. సంస్థ సూచించిన కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. మన స్వంతఆలోచనలకు, ఇతరులు చెప్పిన, సూచించిన సేవలకు అధిక ప్రాధాన్యత ఇవ్వకూడదు. దీనివలన వ్యక్తి ప్రాధాన్యత పెరిగి సంస్థ ప్రాధాన్యత తగ్గుతుంది. సంస్థ యే ఎప్పటికి నిలిచేది మనంకాదు అనే అంశాన్ని ఎలప్పుడు గుర్తుంచుకోవాలి.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు తరచు వారిప్రబోధములలో శాశ్వత ప్రతిపాదికగల కార్యక్రమములను చేయవలసినదిగా సూచించినారు. వాటివలన సమాజమునకు ఎంతో మేలు జరుగుతుంది. ఒక శాంతియుత మైన వాతావరణం ఏర్పడుతుంది.

మన సంస్థలోని మూడు విభాగాల కార్యక్రమములను చక్కగా ఆలోచించి అందరిని కలపుకొని సక్రమంగా ప్రణాళిక ఏర్పరుచుకోవాలి. ప్రణాళిక లేకుండా చేస్తే సేవాసమితిలో క్రమశిక్షణ తగ్గే అవకాశం ఉన్నది.అందుకే సంవత్సర ప్రణాళిక ముందుగా ఏర్పరుచుకోవాలి. వాటిని పద్ధతి ప్రకారం ప్రతి నెలలో చేసుకుంటురావాలి. అన్ని మతాలకు సంబందించి పండుగలు జరుపుకోవాలి.

SSSNNS- మన సంస్థలో శ్రీ సత్యసాయి జాతియ నారాయణసేవ (నిత్యనారాయణసేవ) అమృతకలశాలు, వండిన ఆహారం (Coocked Food) తప్పకుండా ప్రతిసమితి వారు విదిగా చేయాలి. (కనీసం 9 నెంబరు ప్రతిసమితి వారు చేయాలి)

**D.J.P-** తల్లితండ్రులు ఇద్దరిని లేక ఒక్కరిని కోల్పోయినబాలురను సమితిలో చేపట్టి వారికి విద్యా,వసతి, ఆహారము, పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి. ప్రతిసమితివారు 2-3 బాలుర బాధ్యత చేపట్టాలి.(ఆదర్శసెంటరు D.J.P. అనాకపల్లి - దర్శించండి)

**RCC** (Rural community center) - గ్రామాలలో శాశ్వతంగా సేవలందించుటకు గ్రామీణ సార్వజనిక సేవాకేంద్రము ఎర్పరచి వాటిలో భగవాన్ బాబా వారు సూచించిన అన్ని సేవలు విధిగా నిర్వహించాలి. (Educare, Aqua Care, AgriCare, Medicare, Human care, Animal Care, Social Care ఆదర్శసెంటరు RCC కెరెల్లి , రంగారెడ్డి జిల్లా దర్శించండి.).

SSSVIP:గ్రామాలలో సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొన్ని కార్యక్రమాలు టౌన్ (Town) ల లో తగ్గించి అయినా సరే గ్రామస్తులకు సహాయపడే సేవలే చేయాలి. మన జిల్లావారు నిర్ణయించిన SSSVIP గ్రామంలో తగినన్ని సేవలు 3-5 సంవత్సరాల పాటు చేసిమరి తదుపరి మరియొక గ్రామమును ఎంచుకోవాలి.

**బాలవికాస్-** బాలవికాస్1,2,3 గ్రూపులు విధిగా సేవాసమితిలో వుండాలి. దీనికి తగిన ప్రణాళిక ఏర్పరచి బాలవికాస్ గురువులకు, మహిళలకు బాధ్యతను ఇచ్చి మరి 2-3 నెలలకొకసారి కన్వీనరు ఎలా జరుగుతున్నది సమీక్షించి ఒకవేళ బాలవికాస్ సరిగ్గా నిర్వహించని పక్షంలో , తగుచర్యలు తీసుకొని అవసరమైతే పాతవారిని మార్చి కొత్త వారికి బాధ్యతలను ఇవ్వాలి. సీనియర్ సభ్యుల సేవలను వేరే

కార్యక్రమములలో వినియోగించాలి.

**సాధనా శిబిరాలు,స్టడీసర్కిల్స్-** సేవాసమితి సభ్యులకు సంస్థయొక్క పరిజ్ఞానము, అవగాహన కలిగించుటకు సాధన శిబిరాలు, స్టడీసర్కిల్స్ బాగా ఉపయోగపడతాయి. సంస్థ యొక్క నియమాలు, నిబంధనలు అందరికి అర్ధమయ్యే రీతిలో సాధనాశిబిరంలో వివరించాలి. సేవాసమితిలో సభ్యులు తప్పులు చేస్తున్నారంటే సభ్యులకు సరియైన అవగాహన లేనట్లే, దానికి కారణం కన్వీనరు మరియు సమన్వయకర్తలే. సాధనాశిబిరాల్లో సంస్థకు స్వామి సూచించిన మార్గదర్శక సూత్రములను వీడియో / ఆడియో ల ద్వారా కరపత్రముల ద్వారా పంపిణీ చేసి ప్రతి సభ్యునికి అర్ధం చేయించి Quiz / పరీక్ష నిర్వహించవలెను. సంస్థలో నియమ ఉల్లంఘన మహా పాపం. నియమాలను ఎట్టి పరిస్థితిలో మార్చుటకు కన్వీనరుకు అధికారం లేదు. శ్రీ సత్యసాయి సంస్థ యొక్క చార్టర్ మరియు నియమాలు, నిబంధనలు (Rules & Regulations) చాలా చక్కగా మన సాధన నిమిత్తమై ఏర్పరచినవి. వాటిని అర్ధం చేసుకొని పాటించవలెనే గాని ఉల్లంఘన నిషేదం.స్టడీ సర్కిల్స్ వల్ల బాబా వారి ఉపన్యాసముల అంతరార్ధము చక్కగా తెలుస్తుంది. ప్రతివారం ఒక్కరోజైనా స్టడీసర్కిల్ క్లాసు నిర్వహించవలెను.

మనకు వనరులు ఉంటే ఎన్నైనా కార్యక్రమములు చేయవచ్చు వాటికి పరిధిలేదు. కాని సేవాసమితి ఉనికి (existence) నిలబడాలంటే కనీసం నెలకు మూడు కార్యక్రమాలు ఒకటి ఆధ్యాత్మిక ,ఒకటి సేవ మరియు ఒక విద్యా (Spiritual,Service and Educational) కార్యక్రమము నిర్వహించాలి.

**మానవ మరియు ఆర్థిక వనరులు-** ఏ సంస్థలో నైనా ఒక కార్యక్రమము చేపట్టవలెనన్న మానవ మరియు ఆర్థిక వనరులు చాలా అవసరము . వాటిని మన సంస్థ విధించిన నియమాలకనుగుణంగా ఏర్పరుచుకోవాలి. ఇంతకు ముందు వివరించిన ప్రకారము మనం మన స్వంత ఆలోచనలతో ముందుకు వెళ్తే ఇబ్బందులకు గురి అవుతాము. సంస్థ చెప్పినట్లుగా, సూచనల మేరకు మనము సేవాసమితిని నడిపిస్తే మీరు ఎప్పటికీ ఆక్షేపణ లేని నాయకుడుగా (undesputed leader) నిలబడగల్గుతారు. మానవ వనరులను అభివృద్ధి పరుచుటకు కన్వీనరు మరియు సమన్వయ కర్తలు మొట్టమొదట చేయవలసినది సమితిలో భజన చక్కగా నిర్వహించటం. ముందుగా ప్రణాళిక వేసి భజన మందిరం / హాలు /గదిని చక్కగా అలంకరించి స్త్రీల వైపు, పురుషుల వైపు స్కార్ఫుతో (ఇద్దరు) విధిలో వుంచి మంచి రాగ, తాళములతో మధురమైన భజన అలవాటు చేయాలి. ఈ పద్దతి, నిర్వహణ పాతవారిని & కొత్తవారిని ఆకర్శించుతుంది. భజనలో భగవంతుడు మనముందు ఉన్నారు అనే భావనతో చేయాలి.

ఇంటి భజనలు (ప్రతివారం) ప్రతిరోజు (గురు, ఆదివారములు లేక సమితి భజనతప్ప) నిర్వహించాలి. అదే క్రమశిక్షణ, అదే పవిత్రతతో భజనలు ఇండ్లలో కూడా నిర్వహించాలి.

భజనలో ఎవ్వరైనా క్రొత్తవారు వస్తే వారిని ఆప్యాయంగా పలకరించి వారి వివరాలు తెలుసుకొని వారిని అన్ని కార్యక్రమములకు ఆహ్వానించాలి. సేవాసమితి లోని ప్రతివ్యక్తితో సమితి కన్వీనర్ పరస్పర (1 to 1) అవగాహన కల్గియుండాలి. ఏ వ్యక్తి ఏ విధంగా సేవాసమితిలో ఉపయోగపడగలడో కన్వీనరుకు ఒక అలోచన మరియు విచారణ సల్పుతుండడం వలన మానవ వనరులు పెరుగుతాయి. సేవాసమితి కన్వీనరు మరియు సమన్వయకర్తలు ఎల్లప్పుడు చిరునవ్వుతో మృదు బాషణంతో ఇతరుల మనస్సును

జయించాలి. వారి ప్రేమతత్త్వమే ఎంతో మందిని సంస్థకు ఆకర్షిస్తుంది (leave a Divine impresion in the hearts of people you talk..... Baba.).

సేవా సంస్థయొక్క అభివృద్ధియే తన ధ్యేయంగా భావించి ఎక్కువమందికి అవతార దివ్యత్వం అందించిన వాడే నిజమయిన మరియు ఉత్తమమైన కన్వీనరు. ఆర్థిక వనరులు సమకూర్చుకోవడంలో సమితి కన్వీనరు మరియు కార్యకర్తలు భగవాన్ బాబావారు ఇచ్చిన పద్ధతి మాత్రమే పాటించాలి. సమితి స్థాయిని బట్టి 9– 15 (లేక 18) మందిని కోర్ గ్రూప్ (Core Group) ను ఏర్పరుచుకోవాలి.

**ఎవరు Core Group–** సభ్యులు భగవాన్ బాబావారి రూపనామములపై అచంచలమైన భక్తి, విశ్వాసములు, కలిగి అవసరమైతే వారి జీవితాన్ని సర్వస్వము త్యాగం, అర్పితం చేయగల భక్తులను / కార్యకర్తలను మరియు సంస్థకు ఎనలేని సేవలందించి సంస్థయొక్క అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తులు, మరియు ఇతర సంస్థలతో సంబంధం లేని వ్యక్తులు Core Group లో వుండాలి

**ధనం–** ఎట్టి పరిస్థితులలోను భజన / నగరసంకీర్తన తదుపరి మరి ఏ ఇతర కార్యక్రమముల సందర్భములలో గాని ధనంగురించి ప్రకటన, అడగడం పూర్తిగా నిషేదం. భక్తులకు ప్రతినెల పొదుపు చేసే విధానం తెలియచేసి (పూజ తరువాత వారి ఇండ్లలో భగవంతుడి పాదాల దగ్గర కొంత ద్రవ్యం ఉంచడం) అట్టిధనాన్ని ఒక కవరులో ఉంచి గురువారం / ఆదివారం రోజులలో సేవాసమితివారు ఏర్పరచిన డబ్బాలో వేయమని తెలియజేయాలి. కన్వీనరుగాని ఇతర సభ్యులుగాని డబ్బు స్వయంగా తీసుకోరాదు. డబ్బాలో వేసినద్రవ్యం మరియు Core Group సభ్యుల సహకారంతో కార్యక్రమం నిర్వహిచాలి. కొత్తవారి దగ్గర పరిచయం లేని వ్యక్తుల దగ్గర డబ్బు స్వీకరించరాదు. ఏదైనా కార్యక్రమ నిర్వహణకు (ముందుగా ఏర్పరుచుకున్న కార్యక్రమము) (Planned Activity ) భక్తులు / సేవాదళ సభ్యులు డబ్బాలో వేసిన ద్రవ్యం సరిపోని పక్షంలో Core Group సభ్యులు కార్యక్రమ నిర్వాహణకు ముందుకు రావలెను. అంతేకాని ఎర్పరచిన / ప్రకటన చేసిన కార్యక్రమము ఎట్టి పరిస్థితిలో రద్దు (cancel) చేయరాదు. అందుకే Core Group సభ్యులు ముందుగా సమావేశమై వారిస్థాయి మేరకే కార్యక్రమప్రణాళిక ఏర్పరుచుకోవాలి. కార్యక్రమము అయిపోయిన తదుపరి ఏవరైన ఆ కార్యక్రమము గురించి డబ్బు ఇవ్వడానికి వస్తే నిరాకరించాలి. ఎట్టి పరిస్థితి లోను ద్రవ్యం తీసుకొనరాదు.

**ముగింపు** –చిట్టచివరగా భగవంతుడు మనలోని పరివర్తన మాత్రమే గమనిస్తున్నాడు / ఆశిస్తున్నాడు. శక్తితో చేసే కార్యక్రమము కంటే భక్తితో,ప్రేమతో చేసే సేవనే భగవంతుని అనుగ్రహమమునకు నోచుకొనును. భగవాన్ బాబావారు మనయొక్క పవిత్రమైన హృదయపుష్పాన్నే కోరుకుంటున్నాడు అనే ముఖ్యమైన విషయాన్ని మనమెప్పుడు మరువరాదు.

**జై సాయిరాం**